# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ 110001

టెలిఫోన్ నెంబర్: 011-230705700; ఫాక్స్ : 011-23005787

జనవరి 28, 2013

## బీజేపి జాతీయ సంపాద్ధాత శ్రీమతి నిర్మలా సీతారామన్ గారి పత్రికా ప్రకటన

**I.**ఒక ప్రఖ్యాత జాతీయ దిన పత్రికలో ఈ రోజు వచ్చిన వార్త, గతంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కుమారి మాయావతి సోదరుడి కంపెనీలకి సంబంధించిన కొన్ని కోట్లు విలువచేసే ప్రశ్నించదగిన ఆర్థిక లావాదేవీలను బహిర్గతం చేసింది.

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రా ముఖ్యమంత్రికి సోదరుడు అయిన శ్రీ ఆనంద్ కుమార్ యాజమాన్యంలోని ఏడు కంపెనీలు కుమారి మాయావతి పాలనలోని ఐదేండ్ల కాలంలో (2007-'12) సరాసరి రూ. 757 కోట్ల రాబడులను చవిచూశాయి.

2011 అసెంబ్లీ ఎన్నికల కాలంలో శ్రీ అనంత్ కుమార్ 76 కంపెనీలను ప్రారంభించారనీ, లంచాలద్వారా సేకరించిన ధనంతో అతనికి తెలిసిన మూలాల ద్వారా వచ్చే ఆదాయాలకు మించిన ఆస్తులను కలిగి ఉండేవారని అధికారులకు బీజేపి అప్పుడు సమర్పించిన నివేదికల్లో పేర్కొన్నది. శ్రీ కుమార్ తక్కువ పన్నులున్న కొన్ని దేశాలలో ఉన్న కంపెనీలలో కూడా విరివిగా పెట్టుబడులు పెట్టినట్టు బీజేపి సమర్పించిన వివరాలలో ప్రముఖంగా ఉండడం విశేషం. ఆయనకు ముఖ్యమంత్రితో ఉన్న సంబంధాలను అనుచితంగాను, అన్యాయముగాను, వాడుకోన్నారని కూడా తెలిపింది. ఈ రోజు ఎకోనామిక్ టైమ్స్ పత్రికలో వెలువడిన వార్తలు బీజేపి చేసిన ఆరోపణలను ధ్రువీకరిస్తూ ఉన్నాయి. శ్రీ కుమార్ కంపెనీలలో చాలా లావాదేవీలకు సరైన వివరణలు లేవు, వివరణ లేని ఆస్తులు, ఊరు పేరులేని కంపెనీల షేర్లు అమ్మకాల ద్వారా పెద్ద ఎత్తున లాభాలను గడించినట్టు తెలుస్తున్నది. వద్రాగారు గడించిన పద్ధతిలోనే

చాలా పేర్కొనని సేవలు, సదుపాయాలకు గాను ఇతరుల వద్ద ముందస్తు చెల్లింపుల రూపంలో శ్రీ కుమార్ గారి కంపెనీలకు ముట్టాయి.

శ్రీ కుమార్ గారి కంపెనీలకు ముట్టిన ఈ చేల్లిపులు ఎవరిగుండా ముట్టాయి? ఒక లక్ష రూపాయల పెట్టుబడితో ఎంతో పెద్ద ఎత్తున డివిడెండ్లు ముట్టాయి. అవి ఎలా, ఎందుకు ముట్టాయి?

బిఎస్పి అధ్యక్షురాలి సోదరుడు చాలా ప్రశ్నలకే జవాబులు చెప్పాల్సి ఉన్నది. బీఎస్పీ అవినీతికి పరాకాష్ట అయిన కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క ముఖ్యమైన తొత్తు. బహుళ బ్రాండు విక్రయ సంస్థలలో విదేశీ పెట్టుబడుల విషయంపై జరిగిన చర్చలో కుమారి మాయావతి యొక్క ద్వంద్వ వైఖరిని దేశం మొత్తం చూసింది.

- దేశ వ్యాప్తంగా నెలకొల్పిన ఈ కపెనీలపై వచ్చిన ఆరోపణలపై పరిపూర్ణమైన విచారణను జరిపించాలని బీజేపి డిమాండు చేస్తున్నది.
- ఈ కపెనీలకు ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటీసులు జారీ చేస్తుందా?
- బీఎస్పీ అధ్యకురాలి సోదరుడి యాజమాన్యంలోని ఈ కంపెనీలపై స్థానిక విచారణలను జరిపిస్తారా?
- కంపెనీల మంత్రిత్వ శాఖ ఈ కంపెనీలను వెతికి, వాటికి సంబంధించిన పత్రాలను భద్రపరుస్తుందా?

**II.**దేశ వ్యవసాయదారుల పేరుతో తలపెట్టిన మరో కుంబకోణం, సి.ఎ.జి. చొరవతో బహిర్గతం అయ్యింది.

రూ. 52,280 కోట్ల ఖర్చుతో కూడిన వ్యవసాయదారుల రుణాల మాఫీ కార్యక్రమాన్ని పిబ్రవరి 2008లో అప్పటి యు.పి.ఎ. యొక్క మొదటి ప్రభుత్వం ప్రకటించింది. దాని అమలును సి.ఎ.జి. ఏప్రిల్ 2011, మార్చి 2012 మధ్య పరిశీలించారు. ఈ పరిశీలనా 25 రాష్ట్రాల్లో, 90,576 వ్యవసాయదారులకు సంబందించినది, 92 జిల్లాల్లోని వారి ఖాతా ఉన్న 715 శాఖలలో పరిశీలనా జరిపారు. పత్రికల్లో ప్రస్తావించబడ్డ సి.ఎ.జి. నివేదిక వివరాల ప్రకారం ఆ కార్యక్రమం అమలులో అవలంభించవలసిన ఆదేశిక సూత్రాలను కూడా నిర్దేశించకుండా అమలు జరిపినట్టు తెలిపింది. జాతీయ స్థాయిలో నెలకొల్పిన కమిటీ కూడా దాని పనిని సరిగ్గా నిర్వర్తించలేదని తెలిపింది. ఆర్థిక మంత్రిత్వ శాఖకు గానీ, రిజర్వు బ్యాంకుకు గానీ, నబార్డుకి గానీ, వీరందరూ కలిసిగానీ దీని అమలును పర్యవేక్షించే అధికారాలు ఇవ్వలేదు. పత్రికల్లో చెప్పిన దాన్ని బట్టి

చూస్తే, దీనిని పర్యవేక్షించినట్టు చూపెందుకు ఒక సమావేశం జరిగినట్టుగానీ, దానిలోని చర్చాంశాలు గానీ అందుబాటులో లేవని కూడా తెలుస్తున్నది.

అన్నింటికీ మించి, గత ఐదేన్లలో, ఈ రూ. 52,000 కోట్ల ప్రజల సొమ్మును ఎలా ఖర్చుపెట్టారు అనే విషయాన్ని కనిపెట్టేందుకు ప్రభుత్వం ఏ ప్రయత్నమూ చేయలేదు.

ఈ విషయాలు బహిర్గతం అవడంతో గొడవలు అవుతాయనే భయంతో, హుటాహుటిన జనవరి 11, 2013 నాడు ప్రభుత్వం తప్పులకు పాల్పడిన వారిని తీవ్రంగా శిక్షించాలని ఆర్.బి.ఐ. కి, నబార్డుకి ఆదేశాలను జారీ చేసింది. అర్హులుకాని రైతులెవరైతే లబ్ది పొందారో వారినుండి చెల్లింపులను వెనుతీసుకోవాలని కూడా ఆదేశించింది.

- ఈ కార్యక్రమం ద్వారా లబ్ది పొందిన మిగిలిన 3.44 కోట్ల రైతు ఖాతాలను కూడా పరిశీలించాల్సిందిగా బీజేపి డిమాండు చేస్తున్నది.

ఇద్దరు ఆర్థిక మంత్రులు – 2009 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని శ్రీ పి.చిదంబరం ఈ రుణాల మాఫీ కార్యక్రమానికి రూపునిచ్చి, ప్రతిపాదిస్తే, ఆ తరువాత ఆ పదవిని చేపట్టిన శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారు దానిని ఎటువంటి కట్టుదిట్టాలు లేకుండా అమలు చేసారు.

ఈ కార్యక్రమంద్వారా ఎవరికైతే లబ్ది కలగాలని నిశ్చయించారో వారికి లబ్ది కలగలేదని ఇప్పటివరకూ తెలిసిందే. ఇప్పుడు సి.ఏ.జి. నివేదిక దీనిని ధ్రువీకరించింది, అంతే.

- యు.పి.ఏ. ప్రభుత్వం ఈ ఇద్దరు ఆర్థిక మంత్రుల  శ్రీ పి.చిదంబరం, శ్రీ ప్రణబ్ ముఖర్జీల  పాత్రను, బాధ్యతను విస్మరించడంపై, దాని అమలును సరిగ్గా నిర్వర్తించడంలో విఫలతపై వివరణనివ్వాలని బీజేపి కోరుతున్నది.

(ఓ.పి. కోహ్లి)

కేంద్ర కార్యాలయ అధికారి